ChimataMusic.com

# మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..

**చిత్రం: మాతృదేవత (1969)**

**పాడినవారు: P సుశీల**

**గీత రచయిత: దాశరథి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..

నిన్నే కొలిచెదరా... నన్నెన్నడు మరువకురా.. కృష్ణా!!

మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..

నిన్నే కొలిచెదరా... నన్నెన్నడు మరువకురా.. కృష్ణా!!

మనసే కోవెలగా..

**చరణం 1:**

ఈ అనురాగం.. ఈ అనుబంధం.. మన ఇరువురి ఆనందం..

ఈ అనురాగం.. ఈ అనుబంధం.. మన ఇరువురి ఆనందం..

కలకాలం మది నిండాలి.. కలలన్నీ పండాలి..

కలకాలం మది నిండాలి.. కలలన్నీ పండాలి..

మన కలలన్నీ పండాలి!!

మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..

**చరణం 2:**

ఎన్నో జన్మల పుణ్యముగా.. నిన్నే తోడుగ పొందాను
ఎన్నో జన్మల పుణ్యముగా.. నిన్నే తోడుగ పొందాను..

ప్రతి రేయి పున్నమిగా బ్రతుకు తీయగా గడిపేము
ప్రతి రేయి పున్నమిగా బ్రతుకు తీయగా గడిపేము!!

**మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..**

**చరణం 3:**

నీ చూపులలో చూపులతో.. నీ ఆశలలో ఆశలతో
నీ చూపులలో చూపులతో.. నీ ఆశలలో ఆశలతో

ఒకే ప్రాణమై, ఒకే ధ్యానమై ఒకరికి ఒకరై బ్రతకాలి..
ఒకే ప్రాణమై, ఒకే ధ్యానమై ఒకరికి ఒకరై బ్రతకాలి!!

**మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..**
**నిన్నే కొలిచెదరా.. నన్నెన్నడు మరువకురా.. కృష్ణా!!**

**మనసే కోవెలగా.. మమతలు మల్లెలుగా..**